COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 7.11.2019

**ఇంగ్లీషుతోపాటు తెలుగు, ఉర్దూ మీడియంలను సమాంతరంగా కొనసాగించాలి : సిపిఐ(ఎం) డిమాండ్**

వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8వ తరగతి వరకు తెలుగు మీడియం రద్దు చేసి, ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో. విడుదల చేసింది. మొత్తం తెలుగుతో సహా ఉర్దూ తదితర మీడియంలను రద్దు చేసి నిర్బంధంగా ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టడాన్ని సిపిఐ(ఎం) ఖండిస్తున్నది.

ఈ నిర్ణయం భాషా సాంస్కృతిక అభివృద్ధిని, రాష్ట్ర అభివృద్ధిని దెబ్బ తీస్తుంది. కావున తక్షణమే ఈ జివోను ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

దాదాపు 2 లక్షల మంది ఉర్దూ, తమిళం మొదలగు మీడియంలలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతారు. పైగా ఇంగ్లీషు బోధించడానికి అవసరమైన శిక్షణ ప్రస్తుతం ఉన్న వేలాదిమంది ఉపాధ్యాయులకు లేదు. ఒక్కసారిగా మీడియం మారడం వలన గిరిజన, దళిత, పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతారు. డ్రాపౌట్స్ పెరుగుతాయి.

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ గాని, ఎస్.సి.ఇ.ఆర్.టి. చర్చలు జరిపిన మేధావులుగాని తెలుగుమీడియంను రద్దు చేయమని ప్రతిపాదించలేదు. పైగా ఈ నిర్ణయం విద్యా హక్కు చట్టానికి విరుద్ధం.

ప్రభుత్వం పునరాలోచించి తెలుగు మీడియంను రద్దు చేసే జివోను వెంటనే ఉపసంహరించుకోవాలి. ఇంగ్లీషు మీడియంతోపాటు తెలుగు, ఉర్దూ మీడియంలను సమాంతరంగా కొనసాగించాలి. ఏ మీడియంలోనైనా విద్యను కొనసాగించదలచుకున్న వారికి అవకాశం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి